తెలంగాణ ప్రభుత్వం

# పౌరసరఫరాల శాఖ కార్యాలయం

సోమాజిగూడ, హైదరాబాద్ 500082

పత్రిక ప్రకటన : తేదీ : 12.01.2019

## తెలంగాణలో ధాన్య సేకరణ విధానం భేష్

## వీడియోకాల్ ద్వారా రైతులతో మాట్లాడిన

## కేంద్ర ఆహార ప్రజాపంపిణీ కార్యదర్శి శ్రీ రవికాంత్

తెలంగాణ రాష్ట్రంలో ధాన్య సేకరణ విధానం చాలా బాగుందని కేంద్ర ఆహార ప్రజా పంపిణీ కార్యదర్శి శ్రీ రవికాంత్ అన్నారు. రైతులకు కనీస మద్ధతుధర లభించేలా వారికి అందుబాటులో ప్రతి ఐదు కిలో మీటర్లకు ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపంపిణీ, ధాన్య సేకరణ విధానాన్ని పరిశీలించేందుకు రాష్ట్ర పర్యటనకు వచ్చిన శ్రీ రవికాంత్ గారు శనివారం నాడు పౌరసరఫరాల భవన్‌లో భారత ఆహార సంస్థ (ఎఫ్.సి.ఐ) పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం, కొత్తగూడెం, సిద్ధిపేట, మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తున్న రైతులతో వీడియోకాల్ ద్వారా మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలు, రేషన్‌షాపుల్లో లబ్దిదారులు ఐరిస్ ద్వారా సరుకులు తీసుకుంటున్న తీరును ప్రత్యేక్షంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.

**శ్రీ రవికాంత్‌గారు రైతులతో మాట్లాడుతూ....** "గత ఏడాది కంటే ధాన్యం దిగుబడి ఎందుకు ఎక్కువగా వచ్చింది, కనీస మద్ధతుధర లభిస్తుందా ? కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయా ,ధాన్యం విక్రయించిన తర్వాత ఎన్ని రోజులకు డబ్బులు మీఖాతాల్లోకి వస్తున్నాయి, ధాన్యం విక్రయల్లో ఏమైన సమస్యలు ఎదురవుతున్నాయా వంటి అంశాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల రైతులకు కనీస మద్దతు ధర లభించడంతో పాటు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ధాన్యం డబ్బులు సకాలంలో రైతుల ఖాతాలో జమ కావడం, ఐరిస్, బయోమెట్రిక్, రేషన్ పోర్టబిలిటీ వంటివి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నాయని ఈ సందర్భంగా శ్రీ రవికాంత్ వాఖ్యనించారు.

గత ఏడాది ఖరీఫ్ కంటే ఈ ఏడాది ఖరీఫ్‌లో తెలంగాణ పౌరసరఫరాలశాఖ 208 శాతం అధికంగా ధాన్యాన్ని కొనుగోలుకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన ప్రాజెక్టులు, సకాలంలో వర్షాలు, 24 గంటలు కరెంట్, రైతు బంధు వంటి పథకాలురాష్ట్రంలో ధాన్యం దిగుబడికి ప్రధాన కారణాలని, గత ఏడాది 16 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయగా ఈ ఏడాది ఈ ఇప్పటి వరకు 38 లక్షల మెంట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కమిషనర్ అకున్‌సబర్వాల్ వివరించారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వివిధ రకాల బకాయిలు, అలాగే మార్కెట్ రుసుం, ఆర్‌డిసెస్ కమిషన్ ఇతర అంశాలకు సంబంధించి ఎఫ్‌సిఐ నుంచి రావాల్సిన బకాయిలను తర్వతగతిన విడుదలయ్యేలా చూడాలి కోరారు.

పోర్టబిలిటీ విధానాన్ని కూడా లబ్ధిదారులు భారీ ఎత్తున ఉపయోగించుకుంటున్నారని, గడిచిన పది నెలల్లో ఒక కోటి 13 లక్షల, 74 వేల 658 పోర్టబిలిటీ లావాదేవీలు జరిగాయని కమిషనర్ గారు శ్రీ రవికాంత్ గారి దృష్టికి తీసుకెళ్లారు. బయోమ్రెట్రిక్ ద్వారా రేషన్ సరుకులు తీసుకోవడానికి కొంతమంది వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని 16 జిల్లాల్లో 5186 రేషన్ షాపుల్లో ఐరిస్ విధానాన్ని అమల్లోకి తెచ్చామని, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా దీన్ని అమలు చేస్తామని తెలిపారు.

**వీడియోకాల్ ద్వారా రైతులలో మాట్లాడిన కేంద్ర ఆహార కార్యదర్శి శ్రీ రవికాంత్**

**మాల్లారెడ్డి రైతు, భూపాలపల్లి:**

"మా పొలానికి దగ్గర సర్కార్‌వాళ్లు పెట్టిన కొనుగోలు కేంద్రం ఉంది. అక్కడ ధాన్యం తెచ్చి అమ్ముకుంటున్నాం. క్వింటాల్‌కు రూ.1870లాగా కొన్నారు. నాలుగు రోజుల్లో మా బ్యాంకుల్లో డబ్బులు కూడా వచ్చాయి. ప్రభుత్వం పెట్టిన కేంద్రంలో అమ్మితేనే గిట్టుబాటు ధర వస్తుంది. తేమ శాతం 17లోపు ఉంటే వెంటనే కొనుగోలు చేస్తారు. తూకంలో కూడా తేడా ఉండదు".

**రహీమ్ రైతు వరంగల్ :**

"నాకు మూడు ఎకరాల పొలం ఉంది. కరెంట్ బాగా వస్తోంది. నీళ్లు వచ్చాయి. రైతు బంధు కూడా వచ్చింది. 12వేలు వచ్చాయి. పొలం సాగుకోసం ఈ పైసలు మాకు చాలా అక్కరకువచ్చాయి. ఈ సారి బాగా పంటపడింది. మాకు ఈ సారి ఖనాపూర్‌లో కూడా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. 29 క్వింటాల్స్ అమ్మితే రూ.51వేలు వచ్చాయి.

**భాస్కర్ రైతు కొత్తగూడెం:**

ఈ రోజే ట్రాక్టర్‌లో వడ్లు తెచ్చాను, పంట బాగా పండింది, తేమ శాతం చెక్ చేశారు 15, 16 శాతం ఉంది. ధాన్యాన్ని కాంటాలో ఇప్పుడు వేస్తారు. ధాన్యాన్ని ఈ కేంద్రాల్లో అమ్మితెనే మాకు గిట్టుబాటు ధర వస్తుంది. ధాన్యం అమ్ముకోవడానికి ఎలాంటి ఇబ్బంది లేదు.

**రేషన్ లబ్ధిదారుడు వెంకటేష్, మంచిర్యాల జిల్లా:**

ఐరిస్ మిషన్ ద్వారా బియ్యం తీసుకోవడం సులువుగా ఉంది. సమయం కూడా కలిసివస్తోంది. వేలిముద్రలు అరిగిపోవడం వల్ల ఈ పాస్ మిషన్‌లో వేలిముద్రలు పడక బియ్యం తీసుకోవడానికి ఇబ్బందిగా ఉండేది. ఈనెల బియ్యానికి వెళితే ఐరిస్‌తో ఒక నిమిషం కూడా పట్టలేదు.

నోట్: పౌరసరఫరాల భవన్‌లో అధికారులతో సమావేశమై వీడియో కాల్ ద్వారా రేషన్ లబ్ధిదారులు, రైతులతో మాట్లాడుతున్న కేంద్ర ఆహార కార్యదర్శి శ్రీ రవికాంత్.

---

పౌరసరఫరాల శాఖ కార్యాలయం నుంచి జారీచేయబడినది.